# అడల్ట్స్ ఓన్లీ కథ



# ఇంకెప్పుడు?

త్రాగుతున్న టీ కప్పులో 'టప్' మని ఓ నీటి చుక్క పడటంతో ప్రక్కకి, పైకి చూశాను. అది వాన చుక్క. ఆకాశం మేఘాలు కమ్ముకుంటోంది.

కాసేపు రిలాక్స్ అవుదామనుకొని ఆ హైవే ప్రక్కగా ఉన్న దాభాలో కూర్చొని టీ చెప్పాను, మారుతీని ప్రక్క పార్క్ చేసి. వాన పెద్దది కాకుండా సిటీ చేరుకొంటే మంచిదని చెప్పింది మనసు, ప్రక్కనున్న బ్రీఫ్‌కేస్.

సిటీకి ఇంకా గంట ప్రయాణం ఉంది. వర్షం పెద్దయిందంటే రోడ్డు ఎటుందో, ఎక్కడ గోతులున్నాయో తెలియదు.

ఒక గ్రుక్కలో 'టీ'ని ముగించి మారుతీని హైవే ఎక్కించాను. నిజానికి మనసేం బాగోలేదు వచ్చిన పని కాకపోవడంతో.

తెలంగాణ వచ్చేస్తోంది రియల్ ఎస్టేట్ వ్యాపారం మొదలు పెడదామని బిజినెస్ పార్ట్‌నర్ తినేస్తున్నాడు.

కె.సి.ఆర్ పుణ్యమా అని చుట్టుపక్కల రేట్లు పెరుగుతున్న మాట నిజం. అయితే నాకు పెద్దగా నమ్మకం, ఇష్టం లేదు. పార్ట్‌నర్ పోరు పడలేక సరేనన్నాను. స్థలాల వేట మొదలయింది. ఆ ప్రకారం సాయంత్రం నాలుగు గంటలకు ఓ పార్టీకి నేను అయిదు లక్షలు ఎడ్వాన్స్ చెల్లించాలి. మిగతాది రిజిస్ట్రేషన్ నాడు. బ్రీఫ్ కేసులో అయిదులక్షలు తీసుకొని బయలుదేరాను.

పార్ట్‌నర్‌ని వెళ్ళమంటే 'నీ చెయ్యి మంచిది నువ్వే వెళ్ళరా' అన్నాడు.

తీరా వెళ్ళాకా ఆ రోజు పార్టీ రావడం లేదని బ్రోకర్ చెప్పటంతో తిరుగుముఖం పట్టాను.

వాన చుక్కలు నుంచి జల్లు స్థాయికి చేరుకొంటోంది.

మేఘాలు దట్టంగా కమ్ముకొంటున్నాయి. హెడ్‌లైట్స్ లేకపోతే దారి తెలియటం లేదు. టైము ఏడున్నర అవుతోంది. మనసు చికాకుగా ఉండటంతో స్లోగా పోనిస్తున్నాను.

ట్రాఫిక్ ఎక్కువగా లేదు. అప్పుడప్పుడు దూసుకుపోతున్న లారీలు, ఎక్స్‌ప్రెస్ బస్సులు తప్ప.


ఇంతలో దూరంగా ఉన్న డొంక రోడ్డులోంచి హైవే మీదకి నాలుగయిదు ఆకారాలు పరుగెట్టుకుంటూ రావడం కనిపించింది. వాన పెద్దది అవుతూ ఉండటంతో ఏ బస్సునో లారీనో పట్టుకొందామని ప్రక్కనున్న గ్రామం నుంచి ఎవరో పరుగెడుతున్నట్లుగా ఉంది.

ఆ డొంక రోడ్డు హైవేని టచ్ చేసే పాయింట్‌కి నా మారుతి చేరుకొనేసరికి డొంకరోడ్డులోంచి పరుగెట్టుకొచ్చిన ఆకారం నా మారుతికి ఎదురుగా నుంచుని చేతులూపసాగింది ఆపమంటూ.

స్లోగానే వెడుతున్నందున సులభంగానే ఆపగలిగాను. అదే స్పీడ్‌లో ఉంటే ఎంత సడెన్ బ్రేక్ వేసినా రాసుకోక తప్పేది కాదు.

ఆమె ఓ స్త్రీ అని తెలుస్తోంది హెడ్‌లైట్ల వెలుగులో.

ఇంతలో ఓ పెద్ద మెరుపు.



పొన్నాడ సత్యప్రకాశరావు

ఒక్క క్షణం అంతా వెలిగిపోయింది.

ఆ మెరుపంతా తీగగా మారి నా ముందర నిలిచినట్లుంది.

అంత చక్కని, చిక్కని సౌందర్యం. వానలో పూర్తిగా తడిసిపోయిందామె.

గబగబా విండో దగ్గరికి వచ్చి వంగుని ఏదో చెప్పబోతోంది. గ్లాస్ దించాను ఆమెనే చూస్తూ.. మాటలు వినడానికి ప్రయత్నిస్తూ.. ఇంతలో మరో మెరుపు.

ఆమె అందం స్పష్టంగా కనిపించేలా చేస్తున్న ప్రకృతికి శతకోటి వందనాలు చేసుకోవాల్సిందే.

''సార్.. ప్లీజ్ హెల్ప్‌మీ.. సార్.. రౌడీలు తరుముకొస్తున్నారు'' గాలివిసురు ఆమె మాటలని, జల్లుని కూడా మోసుకొచ్చింది.

''రండి'' డోర్ తీసాను.

ఒక్క ఉదుటున లోనికొచ్చి సీట్లో కూలబడింది.

మరుక్షణం నా బుర్రలో మెరుపు మెరిసి ఆమె చెప్పింది నిజమా కాదా అని డొంకరోడ్డు వైపు చూసా.. వెనక్కి జారుకుంటున్న ముగ్గురు వ్యక్తులు కనబడటంతో ఆమె చెప్పింది నిజమే కావొచ్చు అనిపిస్తోంది. ఏదో వాహనం కోసమే డొంకరోడ్డులోంచి పరుగెత్తుకొస్తున్న వాళ్ళయితే వాళ్ళు కూడా నన్ను లిఫ్ట్ అడిగేవాళ్ళు. లేదా ఓ చెట్టు క్రింది నుంచుని వేరే వాహనం కోసం చూసే వాళ్ళు. వెనక్కి జారుకునే వాళ్ళు కాదు అనుకొని మారుతీని ముందు పోనిచ్చాను.

గాలి విసురుకు జల్లులోనికి కొడుతోంది. ఆమెకు గ్లాస్ విండో దించటం చేతకాలేదు.

నేను కొద్దిగా ఆమె వైపు జరిగి చేయి చాచి గ్లాస్ డోర్ దించసాగాను. చాలా మెల్లగా.

మళ్ళీ మెరుపు. కానీ అంతటి మెరుపూ.. కొన్ని లక్షల వోల్ట్ల మెరుపు.. ఈమె పాతిక వసంతాల ముందు సిగ్గుపడాల్సిందే.

ఆమె ఇంకా బెదురుగా వెనుకకి డొంకరోడ్డు వైపే చూస్తూ ఉండటంతో నేను చాలా దగ్గరగా ఉన్నానన్న విషయాన్ని గమనించినట్లు లేదు.

గ్లాస్ విండోని ఎంత నెమ్మదిగా దించినా రెండు మూడు క్షణాలకన్నా ఎక్కువ పట్టదు.

ఆ రెండు క్షణాలలోను నా రెండు కళ్ళూడి పడిపోతాయేమో అనిపించింది. ఇంకో రెండు కళ్ళు ఇవ్వని దేవుడిని తిట్టుకున్నాను. 'ఎంతో రసికుడు దేవుడు..' ఓ కవి పాట గుర్తుకు వచ్చింది. ఎంతో అందమైన ప్రకృతిని ఏర్పర్చాడు. కొండలు, గుట్టలు, మైదానాలు, పచ్చికబయళ్ళు, సెలయేళ్ళు, పూల, పండ్ల తోటలు, ఇసుక తిన్నెలు, లోయలు, జలపాతాలు ఇలా ఎన్నింటినో ఎక్కడెక్కడో సృష్టించాడు. ఎంతగానో విస్తరించి ఉన్న ఈ విశాల ప్రపంచం అంతా తిరిగి అన్నీ చూడటం అందరికీ సాధ్యపడేది కాదని ఆ అందాలన్నింటిని కలబోసి ఓ కుప్పగా పోసి దానికి ప్రాణం పోసి 'స్త్రీ' అన్నాడు. మానవాళికి.. కాదు కాదు మగవాళ్ళకి అంతటి మహోపకారం చేసిన దేవుడు... తన సృష్టిని అందరూ అంతగా చూడకూడదనే అసూయతో మనిషికి రెండు కళ్ళు మాత్రమే ఇచ్చాడు.

ఇంతలో ఉరుము.. చాలా దగ్గరగా పెద్దగా..

ఆమె ఉలిక్కిపడి లోనికి జరిగింది.

సరిగ్గా అదే సమయంలో గ్లాస్ విండోని దించిన చెయ్యిని వెనుకకి తీసుకొంటున్నాను.

ఆ పిడుగుపాటుకి ఆమె కదలడం సుతి మెత్తని యవ్వనం చేతికి తగలడం అంతా క్షణంలో జరిగిపోయింది దూరపుకొండలు మాత్రమే నునుపు కాదనిపించేలా, 'కాలం ఆగిపోవాలని' ఓ కవి ఎందుకు ఆక్రోశించే వాడో అర్థమయ్యేలా.

ఇద్దరం సర్దుకొని కూర్చున్నాం.

రోడ్డు మీదకు దృష్టి సారించాను.

ఆమె స్థిమిత పడుతోంది.

పయిటను అలవోకగా పిండుకొని భుజాల చుట్టూ కప్పుకొంది. మళ్ళీ మెరుపులు మెరిసాయి. ఈసారి కారులో ఎడమ భుజం మీదుగా పైటను కప్పుకోవడానికి కుడి చేతిని పైకెత్తి కుడి భుజం మీదికి పైటను లాక్కొంది.

అంతా క్షణం కాలంలో జరిగింది.

తడిసిన జాకెట్‌లోంచి బ్రా స్ట్రాప్ కూడా స్పష్టంగా కనిపిస్తోంది. నడుం మీద ముడుత, పలుచని పొట్ట.. క్షణంలో పైట క్రిందకి మాయమయ్యాయి.

అందాలు క్రొద్దిగా కనుమరుగుకావటంతో ఆవేశం తగ్గి ఆలోచన పైకొస్తోంది. అసలు ఈ సమయంలో ఆమె ఆ డొంకరోడ్డులోకి ఎందుకు వెళ్ళింది? ఎక్కడనుంచి వస్తోంది? ఒక్క క్షణం కాలితో సీటు క్రింద తడిమాను. బ్రీఫ్‌కేస్ తగిలింది.

అయిదు లక్షలున్నాయి అందులో.

ఒక్క క్షణం బుర్రలో అనేక ఆలోచనలు.., బయాలు.. అందాన్ని ఎర చూపి దారిదోపిడి చేసిన సంఘటనలు, కథలు గుర్తుకు వచ్చాయి.

మళ్ళీ ఆమెకేసి చూశాను. ఇంకా కొద్దిగా వణుకుతూనే ఉంది. పళ్ళు బిగువన చలికాసుకొం



## ప్రశంస

**క్వొయిష్ చిత్రంలో భారీ కిస్‌లతో ముద్దులొలికించిన మల్లికా షెరావత్‌కి మళ్లీ అలాంటి పాత్ర రావడం ఎంతో ఆనందంగా ఉన్నట్టుంది. ఆమె నటిస్తున్న కొత్త చిత్రం లైలా ఈ కోవకే చెందినది. హాలీవుడ్ హిట్ హార్ట్‌బ్రేకర్స్ ఆధారంగా తయారువుతున్న ఈ చిత్రం గురించి అప్పుడే ఎన్నో అంచనాలున్నాయి. అందరి అంచనాలకు తగ్గట్టుగా ఈ లైలా జనాన్ని ఎలా కవ్వించి మెప్పిస్తుందో?**

టోంది.

పాపం అనిపించి కారు ఆపాను. వెనుకసీటులో బ్యాగ్‌లోంచి టవల్ తీసి ఆమెకందించాను. ''థ్యాంక్స్'' చెబుతూ అందుకొని తడి తుడుచుకో సాగింది.

మారుతీని నడుపుతూనే అడిగాను నా అనుమానాన్ని. ''స్నేహితురాలి పెళ్ళికని దగ్గర్లో ఉన్న గ్రామానికి వెళ్ళిందట. భోజనాలు అవీ అయ్యాక రాత్రికి ఉండిపొమ్మంటే ఉండక బయలుదేరిందిట. బయలుదేరిన బస్సు దారిలో చెడిపోతే రెండో బస్సుకోసం ఎదురుచూస్తూ కూర్చొందట. ఇంతలో ముసురుపట్టడం..డొంకరోడ్డులో వెడితే హైవేకి చేరుకోవచ్చని ఎవరో చెబితే ఆటోలో బయలుదేరిందట. ఆటోడ్రైవర్, వాడి ప్రక్కన ఇంకొకడు ఆటో బయలుదేరిన దగ్గర నుంచి ఆమెను అదోలా చూస్తున్నారుట. మధ్యలో ఇంకెవరినో ఎక్కించుకొని ఆటోని డొంకరోడ్డునుంచి ఇంకా తుప్పల వైపు తీసుకెళ్ళి బలవంతం చెయ్యబోయాడుట. ఎలాగో తప్పించుకొని హైవే చేరుకొని తన సాయం పొందిదట'' కథ, సన్నివేశం బాగానే కుదిరాయి.

కరెక్ట్‌గా తన కారునే ఆపడం ఏమిటి? తన దగ్గర బాగా కేష్ ఉందని తెలుసా? కాకతాళీయమా?

ఆమెను మరిన్ని ప్రశ్నలు వేసాను.

ఆమె ఓ ప్రైవేట్ కాలేజీలో లెక్చరర్‌గా చేస్తున్నట్టు చెప్పింది.

ఇంతలో కారు సిటీ లిమిట్స్‌లోకి ప్రవేశించడం, వాన తీవ్రత తగ్గుముఖం పట్టడం జరిగాయి.

లైట్ల కాంతిలో ఆమె కవళికలు, కదలికలు స్పష్టంగా తెలుస్తున్నాయి. ఎక్కడో ఏదో అనుమానం..ఎన్ని కథలు..సంఘటనలు వినలేదు.

సిటీలో ప్రవేశించాం.

సిటీ మొదట్లోనే ఉన్న కాలనీలో ఉంది ఆమె ఇల్లు.

ఇంటిముందు కారు ఆపి ఆమె దిగాక కారు స్టార్టు చెయ్యబోతుంటే... ఒకసారి ఇంట్లోకి వచ్చి టీ త్రాగాకే వెళ్ళాలని పట్టుబట్టింది. తప్పలేదు.

క్రిందికి దిగేసరికి అప్పటివరకు తగ్గుతున్న వాన మళ్ళీ పెద్దదయింది. ఆమె ఇంటి తలుపు తాళం తీసి లోనికి వెళ్ళేలోపున నేనూ తడిసిపోయాను. ఆమె మరోసారి తడిసిపోయింది. లోపలికి వెళ్ళగానే టవల్ అందించి ''తుడుచుకుంటూ ఉండండి. నేను వేడి వేడిగా టీ తెస్తాను'' అని లోనికి వెళ్ళింది. నేను తడిసిన షర్ట్ తీసేసి తల, భుజాలు తుడుచుకుంటూంటే ఇది తినండంటూ ఓ నాలుగు బిస్కెట్లు ప్లేటులో వేసి తెచ్చింది. లైట్ కాంతిలో తడిసిన అందాలను గమనిస్తూనే ''మీరూ బట్టలు మార్చుకోండి. నాకన్నా మీరే తడిసిపోయారు'' అన్నాను.

''ఇదిగో టీ పెడుతూ అదే పని చేస్తున్నా'' అని లోనికి వెళ్ళింది. ఇంటి వాతావరణం చూస్తుంటే ఆమె ఒంటరిగానే ఉంటున్నట్లు కనబడుతోంది. వర్షం ఎక్కువవుతోంది. ఏంటి ఇలా ఇరుక్కుపోయాను. బ్రీఫ్‌కేసు లాక్‌ను తడిమి చూసుకొని ఆమె టేబిల్ ప్రక్కనే పెట్టాను. ఒకటా రెండా అయిదు లక్షలున్నాయి అందులో. అయిదు నిముషాలలో టీ కప్పుతో వచ్చిందామె. తల తుడుచుకొని ఆరబోసుకోవడంతో ముంగురులు నాట్యం చేస్తున్నాయి. తెల్లని చీరలో టీ కప్పుతో వస్తూంటే నాకు మతిపోతోంది. తడిసిన షర్ట్ తీసేసాను కానీ తడిసిన ప్యాంట్‌తోనే ఉండటంతో చలిగానే ఉంది. కొద్దిగా వణుకు. ఆమె టీ తెస్తూ ''నేను మీకు లుంగీ సప్లై చెయ్యలేను. కావాలంటే ఈ బెడ్‌షీట్ లుంగీలా కప్పుకోండి. నా చీర ఇమ్మన్నా ఇస్తాను'' అంది కొంటెగా నవ్వుతూ.

'నిన్ను కప్పుకుంటేగానీ నా చలి ఆగేలా లేదు' అనాలనిపించీ తమాయించుకున్నాను. నా వణుకు చూసి లాభంలేదు. ''ఇదిగో బెడ్‌షీటు..లుంగీ అనుకోండి. నేను వెడుతున్నా'' అంది లోపలికి వెళ్ళబోతూ.

ఇంతలో కరెంట్ పోయింది. టీ త్రాగుతుంటే ''ముందు నేను కొవ్వొత్తి వెలిగిస్తాను'' అంది.

''ఎక్కడ టీ'' అన్నాను.


''ఇదిగో టేబుల్ మీద'' అంటూ చేయి చూపించింది.

నేను అప్పటికే టేబుల్ వైపు రెండు అడుగులు వేయడం జరిగింది.

ఆమె చేయి నా చేతిని తాకింది. నా చేయి వణకడాన్ని గమనించి తన చేతితో పట్టుకొంది. ''అరె బాగా వణకుతున్నారే..సరిగ్గా తుడుచుకొన్నట్లు లేదు'' అంటూ నా భుజం మీద తువ్వాలు తీసుకొని చేయిని తుడిచింది చొరవగా. ఇంకో చేయి తలమీద వేసి జుట్టంతా తడిగా ఉండటం చూసి ''అరె ఇంత తడిగా ఉంటే ఫ్లూ జ్వరం వచ్చేస్తుంది. ఇలా కూర్చోండి'' అంటూ బెడ్ కొసన భుజాల మీద చేతులు వేసి కూర్చోబెట్టింది. తల తుడవసాగింది. ఆ మగువ తెగువతో బుర్ర పనిచేయటం లేదు. చీకటికి కళ్ళు అలవాటుపడ్డాయి. నా తలకు సమాంతరంగా కదులుతున్న ఆమె ఎద, గాలికి మూసిన కిటికీ తెరచుకొంది. శబ్దం చేస్తూ గాలి, మెరుపులు..ఆ వెలుగులో నాకు కేవలం మూడు అంగుళాల దూరంలో నిలబడిన ఆమె

## అంచనా

రాజ్‌కుమార్ సంతోషి దర్శకత్వంలో తయారవుతున్న సినిమాలంటే ఎంతో ఆసక్తి. ఎబి కార్పోరేషన్ లిమిటెడ్ బ్యానర్‌లో ఆయన నిర్మిస్తున్న ఫ్యామిలీ చిత్రం సెంటిమెంట్ కలబోసుకుని శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. అమితాబ్‌బచ్చన్, అక్షయ్‌కుమార్, భూమిక, భావన నటిస్తున్న ఈ చిత్రానికి రాజ్‌కుమార్ సంతోషియే స్క్రీన్‌ప్లే, సంభాషణలందిస్తున్నారు. అందరి అంచనాలకు తగ్గట్టుగా ఈ చిత్రం ఏమేరకు సక్సెస్ సాధిస్తుందో చూడాల్సిందే.



రూపం..తుడవడానికి రెండు చేతులు పైకి ఎత్తడంతో ఉబికిన చనుదోయి, ఆ విస్తారాన్ని కప్పలేక జారిపోతున్న పైట, జగాన్నేలే జఘనభాగం..

తట్టుకోలేక రెండు చేతులతోనూ నడుంని చుట్టేసాను. గుండెల్లో తల దాచుకొంటూ అలాగే వెనక్కి వాలిపోయాను. ఆమె కూడా అల్లుకుపోయింది. అంతటి చలిని కాచుకోవడానికి తడిసిన వొళ్ళే ఎలా సాధనమవుతుందో అర్థమవుతోంది శోధించే కొద్దీ. ఆమెలో సగం అయిపోతే చలేం చేస్తుంది.

★ ★ ★

మొహం మీద ఎండపడటంతో తెలివొచ్చింది. వంటిమీద బెడ్‌షీట్ మాత్రం కప్పబడివుంది. టైం ఏనిమిది అవుతుంది. ఆమె లోపల ఉందేమోనని చూసాను. లేదు. వీధి తలుపు దగ్గరగా వేసి ఉంది. అంత ప్రొద్దునే బయటకు వెళ్ళిందా? బుర్రలో ఫ్లాష్ వెలిగి నా బ్రీఫ్‌కేసి చూశాను. ఖాళీ..అంతా వెదికాను..అయిదు లక్షలు..ఒక్కరాత్రి సుఖం ఖరీదు అయిదు లక్షలా..బాప్ రే...


★ ★ ★

''సార్!'' అంటూ చెవులు, మూసుకుంటూ ఆమె పెట్టిన కేకతో ఈ లోకంలోకి వచ్చిపడ్డాను. ఎదురుగా స్పీడ్‌గా వస్తున్న ట్రక్. స్టీరింగ్ చేతిలోకి వచ్చేస్తుందా అన్నట్లు త్రిప్పితేగాని ట్రక్‌ని తప్పించుకోలేకపోయాను. హైవే దిగి క్రిందికిపోయింది కారు. ఆగి ఊపిరి పీల్చుకొని ఆమెవైపు చూశాను. భయం భయంగా రోడ్డువైపు నా వైపు భయంగా చూస్తోంది. ఒక్కసారి తల విదిలించుకొని 'సారీ' అని మారుతీని మళ్ళీ హైవే ఎక్కించాను.

ఆమె మీద నా అనుమానం నన్ను ఎక్కడెక్కడికో తీసుకుపోయిందన్న మాట. అది కలా అంటే కలా కాదు..చాలా భయంకరమైన ఊహో..మరోటో..కాలు అప్రయత్నంగా సీటు క్రింద తడిమింది. బ్రీఫ్‌కేసు తగిలింది. ఏమయ్యింది నాకు ఈవేళ? కష్టంలో ఉండి లిఫ్ట్ అడిగింది. అంత మాత్రాన నేను డబ్బుతో ప్రయాణిస్తున్నానని తెలిసి ఓ పథకం ప్రకారం తగిలిన అందమైన దొంగే అనుకోవాలా? ఆమె వైపు చూడటానికే సిగ్గుగా ఉంది.

ఇంతలో సిటీ లిమిట్స్‌లోకి ప్రవేశించాం.

పగటి లేదా సాయంత్రం కలలో కాదు ఊహల్లో కూడా కాదు. నిజంగానే..గిల్లుకొని ఋజువు చేసుకొన్నాను. చిత్రంగా అవుట్ స్కర్ట్స్‌లోనే ఉందామె ఇల్లు. డ్రాప్ చేసి బయలుదేరదామనుకొంటే టీ తీసుకు వెళ్ళమంది. నాకు మళ్ళీ అనుమానం. ఆమె అర్థింపు చాలా సంస్కారంగా వుంది. బాగుండదనుకొని లోనికి నడిచాను బ్రీఫ్‌కేస్ గట్టిగా పట్టుకొని. ఇల్లు సాదాసీదాగానే ఉన్నా చక్కగా అలంకరించి ఉంది. హాలులో కూర్చోబెట్టి ఆమె లోనికి నడిచింది. లోనికి వెడుతుంటే మళ్ళీ పరీక్షగా చూశాను. అయిదూ అయిదు ఉంటుంది. ఆడవారికది మంచి హైటే...తగినట్లుగానే ఉంది అంగసౌష్టవం.. ''కూర్చోండి సార్..టీ తీసుకొస్తాను'' అంటూ వెనుకకు తిరిగేసరికి జడ గిర్రున తిరిగి పిరుదుల క్రిందకు జారింది. ఎంత పెద్ద జడో..వర్షం పెద్దది కాకపోయినా, చిన్నగా కురుస్తూనే ఉంది. మళ్ళీ ఈమె టీ కప్పుతో రావడం...వాన పెద్దది కావడం..కరెంట్ పోవడం..ఉరుములు..జలదరింపులు..కౌగలింతలు.. ఓ ప్రక్కన భయం..మరో ప్రక్క ఉత్సాహం..ఉద్వేగం...ఏం జరుగబోతోంది.



ఏమైనాకానీ...అంతటి అందగత్తె ఆహ్వానించాలే గానీ అయిదు లక్షలు వదులుకోవటం ఎంతపని? నలభై అయిదేళ్ళ జీవితంలో మనసు ఎందరిమీదో ఆశపడినా పరస్త్రీని తాకి ఎరగను. ఈమెతో ఇప్పుడు వ్రతభంగమైనా ఫరవాలేదు. ఎంత పుణ్యం చేసుకొంటే..అంతటి అందగత్తె పొందు దొరుకుతుంది?

ఇంతలో టీ కప్పుతో..తెల్లటి చీరలో వచ్చింది- ఆమె కాదు..సుమారుగా ఏభై ఏళ్ళ స్త్రీ.

## బ్లాక్‌బస్టర్

**రాకేష్‌రోషన్ సినిమాలంటే ఇండస్ట్రీలో ఎన్నో అంచనాలుంటాయి. నిర్మాత, దర్శకుడిగా వ్యవహరిస్తూ తన తనయుడు హృతిక్‌రోషన్ హీరోగా నిర్మిస్తున్న క్రిష్ చిత్రం అందర్నీ అలరించేందుకు సిద్ధం అవుతోంది. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రంలో ప్రియాంకాచోప్రా, పునీత్‌యిస్సార్ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రం బంపర్ హిట్ అవుతుందంటోంది ప్రియాంకాచోప్రా.**

ఎక్కడో చూసినట్టు గుర్తు.

తడబడుతూ లేచి నుంచున్నాను. ఆమె తల్లి అనుకొంటా.

''చాలా సంతోషం బాబూ! అమ్మాయిని కాపాడారట. చెప్పింది. నేను చెబుతూనే ఉన్నాను. పెళ్ళి చూసి వెంటనే వచ్చెయ్యమని. రోజులు బాగా లేవు. ఎవరిని నమ్మలేం. మీరు కాబట్టే అమ్మాయిని సురక్షితంగా ఇంటికి చేర్చారు.''

ఆమె పొగిడేస్తోంది. ఆ పొగడ్తలు నాకు తగునా? నేను సేఫ్‌గా చేర్చిన మాట నిజమేకాని నా ఆలోచనలు...ఎన్ని పక్కదార్లు, దొంగదార్లు తొక్కాయి..అంత స్వల్ప వ్యవధిలో..

ఆమెను ఎక్కడ చూసానా..అన్నది అంతుతేలటం లేదు. ఇంతలో ఆమె వచ్చింది చీర మార్చుకొని...ఎంతో స్వచ్ఛంగా తల్లిని పరిచయం చేసి తండ్రి లేరని చెప్పింది ఫోటోకేసి చూపిస్తూ. గోడమీద ఉన్న ఫోటోకేసి చూశాను.

షాక్..మీద షాక్‌లు తగులుతున్నాయి. ఆ ఫోటో రఘురాంగారిది. మా కంపెనీలో ఎంతో సిన్సియర్‌గా పని చేసిన ఎకౌంటెంట్. నాకు బిజినెస్‌లో

ముఖ్యంగా టాక్స్ విషయాలలో ఎన్నో మెళకువలు నేర్పిన వ్యక్తి. నాలుగైదేళ్ళ క్రితం ఆరోగ్యం బాగుండక కొడుకు దగ్గర గడుపుతానని ఉద్యోగం మానేసి వెళ్ళిపోయారు. తరువాత కాలక్రమంలో మర్చిపోయాను. ఒకసారి మా అమ్మాయి పెద్దమనిషి అయినప్పుడనుకొంటా ఫేమిలీతో వచ్చారు. అప్పుడు ఆవిడను చూసాను..ఇప్పుడు గుర్తువస్తోంది.

'ఆయన కాలం చేసినట్లు, కోడలు సరిగ్గా చూడకపోతే మళ్ళీ ఇక్కడకు వచ్చేసినట్లు ప్రస్తుతం ఆయన కూతురు సుజాత లెక్చరర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని లాక్కొస్తున్నట్లు, పెళ్ళి కూడా చేసుకోనట్లు' సుజాత తల్లి చెప్పుకుపోతోంది. నేను సుజాతకేసి చూసాను. మల్లెపూవులా ఉంది.

''అంకుల్ టీ త్రాగండి. చల్లారిపోతోంది''

చెంప పగిలిపోతోంది.

## ఆత్మతృప్తి

**సినిమాల్లో నటించడం ఆ తర్వాత బుల్లితెరకి రావడం మామూలైపోయిందీ రోజుల్లో. అయితే తన ఆసక్తికి తగ్గట్టుగా సినిమాల కోసం కాకుండా ఆత్మ సంతృప్తి కోసం పనిచేసే తారలుంటారు. భరత నాట్యం తనకి ప్రాణం అని చెప్పే అలనాటి నటి శోభన డ్యాన్స్ చేయడం, సినిమాల్లో నటించడం రెండూ వేర్వేరు అనీ మొదటిది మన అభీష్టానికి తగ్గట్టుగా ఉంటే రెండోది దర్శకుడి కనుసన్నల్లో చేయాల్సి ఉంటుందంటోంది. సినిమాల్లో కంటే నృత్యప్రదర్శనలే తనకి ఆనందాన్నిస్తాయంటోంది.**

ఆమె కళ్ళళ్ళోకి చూడలేకపోతున్నాను.

నా విజిటింగ్ కార్డు ఇచ్చి వారికి ఎటువంటి అవసరమున్నా ఏ టైములోనైనా వచ్చి కలవమని, సుజాత పెళ్ళి విషయమై బెంగపెట్టుకోవద్దని మంచి సంబంధం చూసిపెడతానని సుజాత తల్లికి చెప్పి వారి నమస్కారాలు అందుకోలేక వచ్చి మారుతీలో కూలబడ్డాను.

★ ★ ★

నా మారుతీ నెమ్మదిగా పోతోంది.

వాన వెలిసింది.. రోడ్లు తేటగా ఉన్నాయి. కుళ్ళు కొట్టుకుపోవడంతో నా మనసులా.

మనసు కోతిలాంటిదంటారు. ఒకగంట వ్యవధిలో ఎన్ని చిందులు తొక్కింది?

ఆపదలో ఓ అబల సహాయాన్ని అర్థించింది.

ఆమె కథ మీద అనుమానముంటే ఆమె వలలో పడి మోసపోకుండా ప్రయత్నం చెయ్యాలి.

మనసు ఆమె ఎలా మోసం చేస్తుందోనని ఊహించింది.

అదీ మామూలుగా కాదు. 'ఏ లెవెల్లో? A లెవెల్లో'. ఆ మోసాన్ని తిప్పికొట్టడానికి ప్రయత్నించిందా.. లేదు.. అనుమానం ఉన్నా ఆ స్త్రీ కౌగిలి కావాలని ఆరాటపడింది. అనుమానం ఉంటే తప్పించుకోవడానికి ప్రయత్నించాలి. కాని పొందు కోసం పరితపించటం ఎందుకు? అంతా సజావుగా వెడితే పెద్దమనిషిలా బయటపడొచ్చు. ఇప్పుడు జరిగినట్లు.

ఏ మాత్రం అవకాశం వచ్చినా ఆమెను దోచుకునే ఆలోచనలు..ఎందుకిలా జరుగుతోంది?

★ ★ ★

ఇల్లు చేర్చింది మారుతి.

''తడిసారా..బట్టలు మార్చుకు రండి'' భార్య పలకరింపు.

భోజనం చేసి పడుకొన్నాం.

ఆమె నిద్రలోకి జారుకొంటోంది. నాకు నిద్రపట్టడం లేదు. రిలాక్స్ అవ్వడానికి ఎన్నో మార్గాలున్నాయి. ఆ సమయంలో ఒక మార్గం..?!

జరిగి తన నడుం మీద చేయి వేసి నిమరసాగాను. 'సుశీ' అంటూ ఆమె చెవి తమ్మెలు కొరకసాగేను.

''ప్చ్.. ఏంటండీ... నిద్రవస్తోంది. పైగా శుక్రవారం. అందునా ఈడొచ్చిన పిల్లలున్నారు'' విసిరికొట్టింది జాకెట్ మీదకి పాకుతున్న చేతిని..నిండా నలభై లేని భార్యామణి. నిండుగా ఉంటే మాత్రం ఏం లాభం?



అది ఎప్పుడో పాతికేళ్ళ వైవాహిక జీవితంలో నాకర్థం కాలేదు. నాకేకాదు ఎంతోమంది మగవాళ్ళకి అర్థం కాలేదనేది ఈమధ్య ఓ ప్రముఖ జాతీయ పత్రిక సర్వేలో తేలింది. నా బుర్రలో ఏదో ఫ్లాష్ వెలుగుతోంది. కానీ బయటకు రావటం లేదు.

డ్రాయింగ్ రూంలోకి వచ్చి టీవీ ఆన్ చేసాను.

ఏవేవో ప్రకటనలు.. అన్నింట్లోను అందాలే.

కొన్నింట్లో ఎంతో 'ఇది'గా.

టేబుల్ మీద మేగజైన్ తీస్తే.. అందులోనూ అంతే...నాకో మార్కెటింగ్ సీక్రెట్ అర్థమవుతోంది.

"" *Sex Sells* " సెక్స్ దేనినైనా అమ్మిస్తుందట.

ఆడవాళ్ళు వాడే కాటుక, మగవాడు వాడే రేజర్.. ఆడదానికి ఏ విధంగాను అవసరం లేని ఏ వస్తువు ప్రకటనలోనైనా సరే..

ఆడదాని వంపుసొంపులే శరణ్యం..

వీటి ప్రభావం ఎంతవరకు?

ఇంకో నాలుగైదు సంవత్సరాలలో తాత కాబోయే నా పరిస్థితే ఇలా ఉంటే..? ఇంక యువత? సక్రమమార్గం లేని, రాని యువత?

నా మనసు కోతిలా చిందులెయ్యడానికి కారణం..

మనుషులమీద, మనుషుల మాటల మీద తగ్గుతున్న నమ్మకం. నమ్మకాన్ని తగ్గిస్తున్నవి జరుగుతున్న సంఘటనలు.

ఆపదలో ఉన్న అబలను కూడా అనుమానించడానికి ఆస్కారం కనబడుతోంది. సమర్థించుకోగలను.

కానీ ఆమె మోసం చేసే విధానం. ఆమె ఇంట్లోకి వెళ్ళగానే నలుగురు మగాళ్ళు తన్ని డబ్బు లాక్కొన్నట్లు ఎందుకు ఊహించుకోలేదు?

ఎంతో రసవత్తరంగా మోసపోయినట్లు ఎందుకు ఊహించుకోవాల్సి వచ్చింది?

అవకాశం రానంతవరకు పవిత్రంగా ఉండి, అవకాశం రాగానే అరులు చాచటానికి ఎందుకు ఉబలాటపడ్డాను?

తీరని కోరికలా?

మగవాడి సహజమైన బుద్ధా?

ఎప్పుడడిగినా 'ఇప్పుడేమిటండీ'' అంటూ మరి ఎప్పుడో ఎప్పుడూ చెప్పని శ్రీమతా?

కావచ్చేమో?!?

☆